


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## దేవి నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ సంబరాలు శాంతియుతంగా జరుపుకోవాలని

పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు

జిల్లా ఎస్పీ డి. జానకి

### ఘనంగా బతుకమ్మ

# వేడుకలు

తెలంగాణ ఆత్మ గౌరవం, వారసత్వ సంపద కు ప్రతీక బతుకమ్మ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ విజయేందిర బోయి






### జాతీయరహదారుల భూ సేకరణ ప్రక్రియ

# వేగవంతం చేయాలి

జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియపై, దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.



# రాఘవేంద్ర కాలనీలో దేవి శరన్నవరాత్రులుప్రారంభం

**నాగర్ కర్నూల్: 22 సెప్టెంబర్ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణతో పూజలను వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య ప్రారంభమయ్యాయి.బాల త్రిపుర సుందరి దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు.పూజారి జి.శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య ఇరువెంటి స్వామి అనురాధ,కటకం వీరాచారి దంపతులతో గణపతి పూజతో పాటు అమ్మవారి ప్రత్యేక పూజలు మొదటి రోజు జరిగియాయి.అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులకు వేద ఆశీర్వచనాలలు,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు



పాలమూరుశివ, నాని,రఘురాం,సునీల్ శ్యామల, సువర్ణ ,రాధిక యాదమ్మ, నాగమణి, బాలమణి, రామకృష్ణ,చిన్నారులు భక్తులు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలు చేయాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్22:**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విసి హాల్ లో సోమవారం సాయంత్రం వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని, ముఖ్య కూడళ్ళు, జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్, బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని బారం బావి, కొండా రెడ్డి చెరువు వద్ద లైటింగ్స్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ను ఆదేశించారు. పట్టణాలు, మేజర్ పంచాయతీలలో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా




తగు జాగ్రత్తలు చేపట్టాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని, ప్రతీ రోజు ఒక శాఖ తరఫున బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఏవో జయసుధ,ఆయా శాఖల జిల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపూర్ గ్రామంలో దుర్గమాత శరన్నవరాత్రులు ప్రారంభం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్22: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో దేవి దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణతో పూజలను వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య ప్రారంభమయ్యాయి.బాల త్రిపుర సుందరి దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు.పూజారి నారాయణ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య కమ్మరి మహిపాల్,సి.శ్రీనివాస్ దంపతులతో గణపతి పూజతో పాటు అమ్మవారి ప్రత్యేక పూజలు మొదటి రోజు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులకు వేద ఆశీర్వచనాలలు,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సి.చంద్రప్ప, వీరారెడ్డి,గ్రామ ప్రజలు,చిన్నారులు భక్తులు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** చిన్నప్పుడే అమ్మానాన్నలను కోల్పోయిన విద్యార్థి కల్వకుర్తి గవర్నమెంట్ స్కూల్ లో చదువుకొని బంధువుల సహాయ సహకారాలతో నీట్ లో ర్యాంక్ సాధించి నాగర్కర్నూల్ జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన షాద్నగర్ కు చెందిన వంశీకృష్ణను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో ఇంకా ఎత్తుకు ఎదగాలని అన్నారు.

## రాష్ట్రాలు దాటిస్తున్న ఇసుక

**ఇటుక బట్టీలో అక్రమ ఇసుక డంప్ ను గుర్తించారు.**

**ఇల్లీగల్ సెండ్ అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు**




**(ప్రజా జ్యోతి) సెప్టెంబర్/ 22/2025/** కృష్ణ మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామ శివారులో నీ అంజప్ప ఇటుక బట్టిలో అక్రమ ఇసుక ఇల్లీగల్ సెండ్ డంపును గుర్తించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అంజప్ప ఇటుక బట్టిలో రెండు టిప్పర్ల ఇసుక డంపు వేసినట్టు సమాచారం రావడంతో తాసిల్దార్ శ్రీనివాసులు ఆదేశాలతో ఇసుక డంపును సీజ్ చేయమని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇసుక డంపులు వేసి తెలంగాణ నుండి కర్ణాటక రాష్ట్రానికి 40,000 వేలకు అమ్ముకుంటున్నారనే సమాచారం ఉందని తెలిపారు. అక్రమ ఇసుక డబ్బులు వేసి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత ^

# కేజీబీవీ వర్కర్స్ అక్రమ అరెస్టులను ఖండించండి




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)** ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ కార్మికుల డిమాండ్ల సాధనకు ఇచ్చిన "సెప్టెంబర్ 22 ఛలో ఎస్.పి.డి. కార్యాలయం" పిలుపును భగ్నం చేసేందుకు చేసిన అక్రమ అరెస్టులను సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నది. కనీస వేతనాలను రూ. 26 వేలు చేయాలనీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులను భర్తీ చేయాలనీ, కుక్, స్వీపర్, స్కావెంజర్, వాచ్ ఉమెన్ పోస్టులకు 10వ తరగతి విద్యార్హత నిబంధన తొలగించాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలనీ, ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఇవ్వాలనే తదితర డిమాండ్లపై శాంతియుతంగా జరప తలపెట్టిన కార్యక్రమాన్ని భగ్నం చేయపూనుకోవడం విచారకరమైనది. అధికారానికి రాక ముందు "ఆక్యుపై ఇందిరా పార్కు" ఆందోళనలో భాగస్వామయమైన కాంగ్రెస్, 7వ డిమాండ్గా ప్రజాస్వామ్యాన్ని హామినిచ్చిన కాంగ్రెస్ అధికారానికి వచ్చాక ఇలా అప్రజాస్వామికంగా కార్మిక గొంతులు నొక్కాలని చూడడం అత్యంత హేయమైన చర్య. ఎస్.పి.డి. కార్యాలయం దగ్గర నిరసన తెలిపేందుకు అనుమతినిచ్చిన వారు అక్రమ అరెస్టులకు పూనుకోవడం బాధాకరం. తమ సమస్యల గురించి అధికారులకు చెప్పుకొనేందుకు నారాయణపేట జిల్లా నుండి బయలుదేరిన కేజీబీవీ వర్కర్స్ను అరెస్టు చేశారు. టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసింహులు తదితరులను అరెస్టు చేశారు. వీరిని వెంటనే విడుదల చేయాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డిమాండ్ చేస్తున్నది. ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించుకునే కార్యక్రమాలను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ పెంచినవి ఇవ్వాలి.




**కొల్లాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వ్యాప్తంగా కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్యం శ్రీ మంద కృష్ణ మాదిగ.వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పెంచాము అని చెప్పారు మరి ఇప్పటికీ మంజూరు చేయలేదని. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలలో సన్నాహక సదస్సులను నిర్వహిస్తూ వికలాంగులను వృద్ధులను కలుసుకోవడానికి సభలు ఏర్పాటు చేసుకొని. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ సన్నాహక సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వితంతుల ఓట్లు వృద్ధుల ఓట్లు ఒంటరి మహిళ ఓట్లు వికలాంగుల ఓట్లు వేసుకొని గద్దెనిఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 సంవత్సరము డిసెంబర్ నెలలో ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానము మా పార్టీ అధికారంలోకి వస్తే మీకు పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చారు, కానీ ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వంపై ద్వజమెత్తారు మందకృష్ణ మాదిగ. 2007 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పెన్షన్ల పైన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి పెన్షన్లు పెంచిన ఘనత ఎమ్మార్పీఎస్ కు ఉన్నది అని మాట్లాడారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పెంచిన పింఛన్లు గురించి రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడటం లేదు ఎందుకు అని ప్రతిపక్ష పార్టీ పైన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పైన జీవనాధారంగా కొనసాగించే వృద్ధులు ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారు. గ్రామాలలో వృద్ధులు బుక్కెడు బువ్వ కోసం జీవిస్తున్న వృద్ధులు ఎంతోమంది ఉన్నారు వృద్ధుల పెన్షన్లను చూసి కుటుంబాలలో బుక్కెడు బువ్వ పెట్టే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు, వితంతులు ఒంటరి మహిళలు వికలాంగులు కుటుంబాలలో పెన్షన్ల పైన జీవనం పోషిస్తున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు కాబట్టి మీరు తక్షణమే పెంచిన పెన్షన్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము పెన్షన్లు మంజూరు చేసే వరకు ఎంఆర్పిఎస్ ఉద్యమం ఆగదని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మండలాలలో దీక్షలు చేపట్టే కార్యక్రమం చేపడతామని సన్నాహక సభ వేదికపై నుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు, అనంతరం అప్పటికి రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన మాట నెరవేర్చకపోతే ఎమ్మార్పీఎస్ ఉద్యమం హైదరాబాదులో పెద్ద ఎత్తున లక్షలాది వృద్ధులు వితౌంతులు వికలాంగులు ఒంటరి మహిళలు సమక్షంలో హైదరాబాదు పిలుపు ఇవ్వడం జరుగుతుందని మాట్లాడారు. 2007లో పెన్షన్లు పెంచిన ఘనత ఎంఆర్పిఎస్ కి ఉన్నది అదే విధంగా మళ్లీ రాష్ట్రంలో వికలాంగులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు ఇచ్చే అంతవరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మా పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్లు పెట్టుకున్న విధముగా అవకాశం కల్పించి ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమ పథకాల గురించి ఒక పార్టీపై మరొకరు విమర్శలు చేసుకోవడం తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల గురించి ప్రతిపక్ష పార్టీ రాష్ట్ర అధికార పార్టీని అడగడం లేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ. కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మండలాల ఇన్చార్జులు జిల్లాల ఇన్చార్జులు గ్రామ పార్టీ అధ్యక్షులు వృద్ధులు ఒంటరి మహిళలు వికలాంగులు వితంతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి




**గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలించడం జరుగుతుందన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డిఓ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా బోర్ మోటర్ రిమోట్ యంత్రాల పంపిణి

-జాతీయ యువజన అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో రైతులకు ఉచితంగా బోర్ మోటర్ ఆన్ -అఫ్ చేసే అగ్రి రిమోట్ యంత్రాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్ మాట్లాడుతూ రైతులు నిత్యం పంటలకు నీరు అందించే సమయంలో స్టార్టర్ బాక్స్ దగ్గరికి వెళ్లి కరెంటు షాక్, పాము కాటులకు గురై మృతి చెందుతున్నారు. ఈ అగ్రి రిమోట్ యంత్రాల బిగించుకోవడం వలన 2 కి.మీ వరకు రిమోట్ సహాయంతో మోటర్ ఆన్ ఆఫ్ చేసుకోవొచ్చని, దీని వలన రైతు ప్రాణ నష్టాన్ని తగ్గించొచ్చని తెలిపారు. యువత రైతుల కొసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కల్వకుర్తి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ అసిస్టెంట్ ప్రణిత, సేవా బృందం సభ్యులు హరీష్, రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభ మయినశరన్నవరాత్రి ఉత్సవాలు....



శ్రీ ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు..



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తుల చే పల్లకి సేవ,దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం,పెద్ద మంగళహారతి, ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంసృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** పెంట్లవెల్లి మండలంలోని 10 గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పెంట్లవెల్లి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా.అనంతరం జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుంచి జీతాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబం గడవలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారని వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసి కార్మికులకు దసరా పండగ రోజు ఉపవాసం లేకుండా పండగ జరుపుకునేటట్టు జీతాలు ఇచ్చి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,రెండు లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కార్మికులకు గ్రామాలలో అందించాలని మాట్లాడారు. గ్రామాలలో సబ్బులు నూనెలు డ్రెస్సులు బ్లౌజులు శానిటైజ్ ఇవ్వడం లేదని వెంటనే ఇవ్వాలని వారు అన్నారు . గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా వేతనాలు ప్రతినెల ఒకటో తారీకు నాడు వారి అకౌంట్లో జమ చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని. మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అధికారంలోకి రాకముందు ఇచ్చిన వాగ్దానాలను, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తుందని మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మొండి వైఖరి వదిలి వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనిలేనిచో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హన్మంతు. వ్యాకాస నాయకులు గోపాలు. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండలకార్మికులు చిట్టెమ్మ. కృష్ణయ్య. లక్ష్మి. పద్మ .బాలరాజు కాసిం చంద్రుడు కవిత. ఎల్లమ్మ. పుల్లమ్మ. ఈశ్వరయ్య. శాంతమ్మ. నిరడి చిన్నమ్మ. గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై వేగవంతం పెంచాలి


### వివిధ పోలీస్ స్టేషన్ ల లో రికార్డుల పరిశీలన

### జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్.చౌహన్



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22** మహబూబ్‌నగర్ జిల్లాలో సోమవారం నాడు వార్షిక తనిఖీ రికార్డుల పరిశీలన పెండింగ్ కేసులపై వేగవంతం పెంచాలని జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహన్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి కార్యాలయంలను వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేయాలని ప్రతి కేసును నాణ్యతతో దర్యాప్తు చేసి ప్రజలకు న్యాయం అందించాలని పోలీస్ సిబ్బందికి తెలిపారు.శ్రద్ధ క్రమశిక్షణ పారదర్శకతతో పనులు నిర్వహించాలి అన్నారు. పోలీస్ స్టేషన్లలో రికార్డులు సౌకర్యాల పరిపాలన శాంతి భద్రతా పరిరక్షణలో భాగ్యస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం. డిఎస్పీ వెంకటేశ్వర్లు. రూరల్ సిఐ గాంధీ నాయక్. మహమ్మదాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనం...



**వెల్దండ సెప్టెంబర్ 22 (ప్రజాదర్బార్):** మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ధాన్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉప్పు అంజనేయులు, జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల చేత కుంకుమార్చన గావించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆనంద్ కుమార్, ఉప్పు అంజనేయులు, జ్యోతిలను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బి కుమాండ్ల శ్రీనివాస్ దంపతులను సర్పంచ్ భూపతిరెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పూరి వజ్ర లింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్, జూలూరి సత్యనారాయణ, జూలూరి కుమార స్వామి, పూరి ఎర్ర వజ్ర లింగం, జూలూరి ఈశ్వరయ్య, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పోలాది సంతోష్, కోశాధికారి పూరి అనిల్, జూలూరి బాలస్వామి, పూరి శివ, పసుపుల రాఘవేందర్, ఆలంపల్లి కృష్ణ, బాదం జగదీశ్వర్, కిరణ్, శ్రీకాంత్ తోపాటు ఆర్యవైశ్య మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మఖ్తల్ లో రోజు రోజుకు రెచ్చిపోతున్న దొంగలు

## -పది తులాల బంగారు,50 వేల నగదుతో ఉడాయించిన గుర్తుతెలియని దుండగులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** నారాయణపేటలో బంగారు నగలు చేసుకునేందుకు 10 తులాల బంగారం, 50 నగదు ఉన్న బ్యాగును మహిళా చేతిలో నుండి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయిన సంఘటన సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మఖ్తల్ బస్టాండ్ చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు బాధితుల నుండి 10 తులాల బంగారు, 50వేల నగదు ఉన్న బ్యాగును దొంగిలించబడిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బాధితురాలు మైమున బేగం చెప్పిన వివరాల ప్రకారం: - తమ ఇంట్లో జరిగే పెళ్లికి పాత బంగారంతో కొత్త నగలు చేయించుకోవాలని 10 తులాల బంగారాన్ని 50 వేల నగదును బ్యాగులో ఉంచుకుని 11 గంటల ప్రాంతంలో సమయంలో నారాయణపేటకు వెళ్లడానికి మఖ్తల్ బస్టాండ్ లో బస్సు ఎక్కి సీట్లో కూర్చున్న తర్వాత బ్యాగు చూసుకుంటే బంగారం, నగదు ఉన్న బ్యాగు కనిపించకపోవడంతో బస్సులో బస్టాండ్ ప్రాంతంలో వెతికినా కూడా బ్యాగు దొరకకపోయేసరికి బంగారు 50 వేల నగదు ఉన్న బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించబడిందని గమనించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మఖ్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో నివాసముంటున్న మైమునాబేగం త్వరలో ఇంట్లో జరిగే పెళ్లికి కొత్త నగలు చేయించాలని అందుకు తమ దగ్గర ఉన్న 10 తులాల బంగారం,50 వేల నగదును పర్సులో ఉంచుకొని తన కుటుంబీకులైన,జతీయబేగం,ఫౌజియాబెగంతో కలిసి మఖ్తల్ బస్టాండులో నారాయణ పేట వెళ్లే రద్దీగా ఉన్న బస్సును ఎక్కి సీట్లో కూర్చున్న తర్వాత బ్యాగు కనబడలేదని వారు చెప్తున్నారు. జరిగిన సంఘటనపై మఖ్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టుగా బాధితురాలు మైమూన బేగం తెలిపారు. కేసు నమోదు చేసుకున్న మక్తల్ పోలీసులు మఖ్తల్ బస్టాండ్ పరిసరాలలో ఉన్న సిసి కెమెరాలు ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.

# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐజి ఎల్ఎస్ చౌహాన్



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్ సోమవారం మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చిన డిఐజి ఎల్ఎస్ చౌహాన్ కు ఎస్సై శేఖర్ రెడ్డి స్వాగతం పలికి పోలీసు సిబ్బందితో కలిసి గౌరవ వందనం తెలిపారు. అనంతరం డిఐజి ఎల్ఎస్ చౌహాన్ పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్, ప్రాసెస్ అప్లికేషన్లను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డుల ను పరిశీలించారు. ఎస్సై తో మాట్లాడుతూ పోలీస్స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు. గ్రామాల్లో గస్తీ పెంచాలని, డయల్ 100 ఫిర్యాదులకు వేగంగా స్పందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా జరపాలని సూచించారు. సైబర్ క్రైమ్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని ప్రజలకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఏ విధంగా నియంత్రించుకోవచ్చు అనే విషయాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. డిఐజి వెంబడి జిల్లా అడిషనల్ ఎస్పీ రత్నం, మహబూబ్నగర్ జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు , సీఐ గాంధీ నాయక్, ఎస్సై శేఖర్ రెడ్డి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కంకల చిన్నయ్య చనిపోయారు గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడారు ఇంటి పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, విజయ డైరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్క లింగం, యూత్ అధ్యక్షులు కిషోర్, యువజన నాయకులు యాదగిరి రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు, కడల శివ, అల్లుడు కృష్ణ, బాల మల్లయ్య, కంకల శివ, ఉన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేజీబివి నర్వ విద్యార్థులు ఎంపిక



నర్వ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో నారాయణపేట్ జిల్లా జట్టుకు కేజీబివి నర్వకు చెందిన నలుగురు విద్యార్థినులు అండర్-16 విభాగంలో ఎంపికైనట్లు లిపి.ఇ.టి. త్రివేణి తెలిపారు.సోమవారం మరికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే జిల్లా జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎంపికైన విద్యార్థినులు పి. సుకన్య, కె. లతకుమారి, వై. మౌనిక, సి. భారతి లు ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు."మన కేజీబివి విద్యార్థులు క్రీడలలో కూడా విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయికి చేరుకోవడం చాలా గర్వకారణం అని లిపి. ఈ. టి త్రివేణ అన్నారు.ఈ సందర్భంగా లికేజీబివి నర్వ ప్రత్యేక అధికారి శిరీషమాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సహకారం, పోరాట స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయి. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేసి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# లాలయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మిడ్జిల్ బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మంద భీంరాజ్ తండ్రి లాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి లాలయ్య అంత్యక్రియల్లో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన గోదా ప్రసాద్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన బురమోని యాదయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను వేర్వేరుగా పరామర్శించారు. మాజీ మంత్రి వెంట మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, నాయకులు కరాటే శ్రీను, అమర్నాథ్ రెడ్డి, జంగారెడ్డి, జైపాల్ రెడ్డి మథిన్ శ్రీనివాస్ గౌడ్, మిడ్జిల్ మండలం యూత్ వింగ్ అధ్యక్షుడు పట్నం బంగారు , నరసింహారెడ్డి, సత్యనారాయణ గౌడ్, నామని శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయరహదారుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

విసి మీటింగ్లో కలెక్టర్లకు సీఎం ఆదేశం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియపై, దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కోర్టు కేసులు ఉన్న భూముల వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి భూములను సేకరించే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. రీజనల్ రింగ్ రోడ్ ఉత్తర, దక్షిణ భాగాలు, రేడియల్ రోడ్ల నిర్మాణంపై పలు సూచనలు చేస్తూ, పెండింగ్లో ఉన్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నుండి బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంపై సమీక్షలో చర్చించి, వీలైనంత త్వరగా రూట్ మ్యాప్పై తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే, హైదరాబాద్ శ్రీశైలం హైవేలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నుండి వీలైనంత త్వరగా అనుమతులు పొందాలని చెప్పారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధితో పాటు పర్యాటక రంగం మరింత విస్తరించగలదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియను అక్టోబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టంచేశారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల సమస్యలను ఉన్నతాధికారులకు అందించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటానని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జాతీయ రహదారుల ఈఈ సురేందర్, ఆర్డీవోలు సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి,డిఇ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

-చిన్నపాటి కేసులు వద్దు.. అక్రమ రేషన్ బియ్యం రవాణాకు అడ్డుకట్ట వేయండి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి): ఊట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్తాపూర్ గ్రామంలో ప్రజల నుంచి తక్కువ రేటుతో సేకరించి ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు కర్ణాటక కు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుంటే ఊట్కూర్ పోలీసులు రేషన్ బియ్యాన్ని పట్టుకుని వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఊట్కూర్ ఎస్ఐ రమేష్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను విచారించగా సమస్తాపూర్ గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో ప్రజల నుండి తక్కువ ధరకు సేకరించిన రేషన్ బియ్యానికి ఓనర్ ఎరుకలి వెంకటేష్ అని తాను కేవలం రేషన్ బియ్యాన్ని రవాణా మాత్రమే చేస్తున్నట్లు ఎరుకలి హరీష్ అనే వ్యక్తి తెలిపినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 2.45 కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకొని డిటి గారి పంచనామా అనంతరం ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఊట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఇది ఇలా ఉంటే మక్తల్ నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో ప్రజల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి పక్క రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలో ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు అక్రమార్కులు పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని, ఏడాదికి ఒక్కసారి అన్నట్టు ఇలాంటి కేసులు కాకుండా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కనపడితే కాకుండా పెద్ద ఎత్తున దర్యాప్తు చేపట్టి అసలు రేషన్ బియ్యం సేకరణ ఎక్కడెక్కడ కొనసాగుతుందో అక్కడ నిఘా పెంచి చర్యలు చేపడితే రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ప్రజావాణికి 41 ఫిర్యాదులు



గద్వాల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 41ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి :

రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఎన్.ఐ.సి.కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్ తో పాటు కలెక్టరేట్ ఏ.ఓ.సువర్ణ రాజ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నిధికి ఐదు లక్షల విరాళం ఇచ్చిన ప్రతాప్ కుమార్



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మహబూబ్ నగర్ నగరంలో అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్ విద్యా నిధికి 5 లక్షల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే సమక్షంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. విద్యా నిధికి విరాళం ఇచ్చిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్ ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా నిధికి వచ్చే ప్రతి పైసా కూడా విద్యాభివృద్ధికే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి చాలా గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యా నిధికి ఐదు లక్షల రూపాయల విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ సంబరాలు శాంతియుతంగా జరుపుకోవాలని

జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22.** మహబూబ్ నగర్ జిల్లాలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ పండుగలను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డి. జానకి సోమవారం నాడు తెలిపారు. ఉత్సవాల సందర్భంలో మహిళలు యువతులపై ఎలాంటి వేధింపులు ఈవ్‌టీజింగ్ ఘటనలు జరగకుండా ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.జిల్లాలో మొత్తం 315 దుర్గామాత విగ్రహాలు ఏర్పాటు చేయబడినట్టు తెలిపారు. ప్రతి మండపం వద్ద ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండపాల వద్ద పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయబడతాయని తనిఖీల సమయంలో నిర్వాహకులు సహకరించాలని అన్నారు.ప్రజలకు ముఖ్యంగా మహిళలకు యువతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని మండపాల వద్ద విద్యుత్ వైర్ల సమస్యలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అగ్ని ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు రెండు బకెట్ల ఇసుక తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద కాలనీలలో నిరంతర పోలీస్ పెట్రోలింగ్ బందోబస్తు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే పోలీసులకు



సమాచారం ఇవ్వాలని వాలంటీర్లకు సూచించారు.దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించబడ్డాయని డీజే లకు అనుమతి లేదని కేవలం చిన్నపాటి లౌడ్‌స్పీకర్లు మాత్రమే ఉపయోగించుకోవాలని చెప్పారు. రాత్రి 10 గంటల తరువాత స్పీకర్లు ఆపివేయాలని తెలిపారు.అలాగే సోషల్ మీడియాలో అనవసర విషయాలు అసత్య ప్రచారాలు చేయరాదని ఎవరి మనోభావాలను దెబ్బతీసే పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను నమ్మరాదని అత్యవసర సమయంలో ప్రజలు డయల్ 100 కు వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## పిల్లల మర్రి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తెలంగాణ ఆత్మ గౌరవం, వారసత్వ సంపద కు ప్రతీక బతుకమ్మ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ ఆత్మ గౌరవం, వారసత్వ సంపద, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కి ప్రతీక బతుకమ్మ పండుగ అని మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకొనే బతుకమ్మ దీవెనలతో రాష్ట్రంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా, తెలంగాణ సుభిక్షంగా ఉండేలా గౌరమ్మ తల్లి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సోమవారం సాయంత్రం మహబూబ్ నగర్ నగరం లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పిల్లల మర్రి లో నిర్వహించిన రెండవ రోజు అటుకుల బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకకు హాజరై మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు చారిత్రాత్మక ప్రదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. బతుకమ్మ అంటేనే తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమస్ఫూర్తి, మహిళా శక్తి అని ఆయన చెప్పారు. బతుకమ్మ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, మహిళలను సంఘటితం చేస్తుందన్నారు. బతుకమ్మ-నవరాత్రుల పూజలు ఫలించి, ప్రజలందరి కోరికలు తీరాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, మహిళా శక్తి క్యాంటీన్ లు, అంతే కాకుండా సోలార్ పవర్ ప్లాంట్ లను సైతం మహిళలకు



అప్పగిస్తున్నామన్నారు. వేలాది గా తరలివచ్చిన అక్కాచెల్లెళ్ళు సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూలను పూజించే పండుగ, ప్రకృతిని ఆరాధించే, మహిళలు ఐక్యంగా నిర్వహించుకునే పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ 9 రోజుల పాటు చారిత్రక, పర్యాటక ప్రదేశాల్లో వివిధ జిల్లాలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా పిల్లల మర్రి పర్యాటక కేంద్రం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ చెడుపైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆమె అభివర్ణించారు . జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కలశాల, పబ్లిక్ హెల్త్, పశు సంవర్ధక శాఖ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, డి.ఆర్.డి.ఓ, మున్సిపల్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి కార్యాలయం శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు లయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ మహిళలను ఉత్సాహ పరిచారు. మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనితా మధుసూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, జిల్లా పర్యాటక అధికారి, డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, పురావస్తు శాఖ ఏ.డి.నాగ లక్ష్మి, అదనపు పి.డి.శారద తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా బంగారు మైసమ్మ



**జడ్చర్ల, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, విజయ్ కుమార్ ప్రియాంక దంపతులు, గుండు చంద్రశేఖర్, యాదగిరి, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి..



**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ కుటుంబాన్ని సోమవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత పరామర్శించారు. వెంకటేష్ మాతృమూర్తి అయిన అలివేలమ్మ అకాల మరణం పట్ల పూజా కార్యక్రమానికి హాజరై వారి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్,ఎస్పీకి ప్రజాపాలన పుస్తకం అందజేత





**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22ప్రజా జ్యోతి** తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యుడు,రచయిత ముచ్చర్ల దినకర్ తాను రాసిన"మన ప్రజాపాలన ప్రగతి వైపుకు తెలంగాణ పయనం"పుస్తకాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లకు వారి కార్యాలయాలలో అందజేశారు. ఈ సందర్భంగా రచయిత దినకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాటి నుండి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వ్యాసాల రూపంలో పుస్తకంలో సమగ్రంగా ప్రస్తావించానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఈ గ్రంథాన్ని అంకితం చేయడం జరిగిందని వెల్లడించారు.కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రచయిత ముచ్చర్ల దినకర్ తెలంగాణ ప్రజాపాలన, ప్రభుత్వ సంక్షేమఅభివృద్ధి పథకాలపై విశ్లేషణాత్మకంగా వివరించినందుకు అభినందించారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.



భూసేకరణలో ఎలాంటి అలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లా విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎన్ హెచ్ ఈ.ఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిపల్లి గ్రామంలో ప్రజా సేవలతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి

**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తమ సొంత ఖర్చులతో గ్రామ అభివృద్ధికి ముందుండి సేవలందిస్తుండటంతో ప్రజలు వీరిని "నిజమైన ప్రజా నాయకులు"గా కొనియాడుతున్నారు.గ్రామంలో పర్యటించిన ఈ నాయకులు, రాత్రివేళల్లో వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించారు. చీకటిలో పాములు, తేళ్లు తిరగడం వల్ల భయాందోళనకు గురవుతున్నామని గ్రామస్తులు చెప్పడంతో, ఇప్పటివరకు ముప్పై వీధి లైట్లు తమ సొంత ఖర్చుతో ఏర్పాటు చేయించారు."మేము గత కొన్ని నెలల నుంచి వీధి లైట్ల కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్నోసార్లు కోరాం. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి వెంటనే స్పందించి స్తంభాలకు లైట్లు పెట్టించారు. రాత్రివేళల్లో మేము సురక్షితంగా తిరగగలుగుతున్నాం" అని గ్రామస్థరాలు తెలిపారు.అదే విధంగా, గ్రామంలో మురికికాలువల సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు పూడిపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లక ఇళ్ళ ముందర లో చేరడంతో, దుర్వాసన వ్యాప్తి కావడం, దోమల వల్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని వివరించారు. దీనిని గమనించిన ప్రభంజన్ గౌడ్, మోహన్ రెడ్డి వెంటనే జెసిబి సహాయంతో కాలువలను శుభ్రం చేయించారు. "మేము ఏ సమస్య చెప్పినా వీరు ఆలస్యం చేయరు. తక్షణమే పరిష్కారం చూపుతున్నారు. ఇలాంటి నాయకులు గ్రామానికి వరమని చెప్పాలి" అని గ్రామస్తుల అన్నారు.అలాగే ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ గేట్ గత నాలుగేళ్లుగా పనిచేయకపోవడంతో తాగునీరు మలినమవుతున్నదని ప్రజలు





వినిపించిన సమస్యపై కూడా వీరు స్పందించారు. కొత్త గేట్ ఏర్పాటుకు హామీ ఇచ్చి పరిశుభ్రమైన నీరు అందేలా చూసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. "ఇప్పటివరకు మా సమస్యలు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ప్రభంజన్ గౌడ్ గారు, మోహన్ రెడ్డి గారు మాట ఇస్తే తప్పకుండా చేస్తారు అన్న నమ్మకం మాలో ఉంది" అని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు.ప్రతి సమస్యను విని వెంటనే పరిష్కారం చూపుతున్న ఈ ఇద్దరు నాయకులు గ్రామ ప్రజలతో కలిసిమెలిసి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఇలాంటి నిజమైన నాయకులు ఎప్పటికీ గ్రామానికి అవసరమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద ఆరు గేట్లు ఓపెన్..

**దేవరకద్రసెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద సోమవారం అధికారులు ఆరు గేట్లు ఓపెన్ చేశారు. తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్నందుకు ప్రాజెక్టులో రోజు రోజుకు నీటిమట్టం పెరగడం వల్ల అధికారులు గేట్లు ఓపెన్ చేయడం జరిగింది. ప్రాజెక్టు కింద ఉన్న ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. దసరా సందర్భంగా సాగర్ కు సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రాజెక్టు వద్ద ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు సూచించారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా బంగారు మైసమ్మ



**కొల్లాపూర్ , సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి .** కొల్లాపూర్ పట్టణ లో మహబూబ్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న సమీవృక్షం కింద ఉన్న దేవాలయ మండపంలో. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## పోక్సో కోర్టు స్పెషల్ పి పి గా పెద్దిరెడ్డి దామోదర్ రెడ్డి నియామకం



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22ప్రజా జ్యోతి** జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పెద్దిరెడ్డి దామోదర్ రెడ్డి ని ఎన్నికచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్పెషల్ పి పి గా ఎన్నికైన దామోదర్ రెడ్డి మూడు సంవత్సరా పాటు స్పెసల్ పి పి గా సేవలు అందించనున్నారు. నియామక పత్రం అందుకున్న దామోదర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కోర్ట్ లో విధుల్లో చేరారు. నాగర్ కర్నూల్ కోర్టు జిల్లా కోర్టుగా ఆవిర్భవించిన తర్వాత రెండవ స్పెషల్ పి. పి.గా ఆయన ఎన్నిక అయ్యారు.నియామకంలో సహకరించిన ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి కి,ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి కి,బార్ కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.స్పెషల్ పి.పి.గా ఎన్నికైనదామోదర్ రెడ్డికి బార్ అసోసియేషన్లు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు

-ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ పి.అమరేందర్



**నాగర్ కర్నూల్ : 22 సెప్టెంబర్ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.అమరేందర్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయిని,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు,ఏవో చంద్రశేఖర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో బాలా త్రిపుర సుందరి దేవి అవతరణతో నవరాత్రి వేడుకలు ప్రారంభం

**జడ్చర్ల, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** దేవీ నవరాత్రుల పర్వదినాల్లో జడ్చర్ల ఊరకుంట పోచమ్మ దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. శనివారం సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారం ధరిస్తూ భక్తులకు తన దివ్య రూపంలో దర్శనమిచ్చారు. అలంకార శోభతో తేజోమయంగా కనిపించిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు "అమ్మా తల్లీ" అంటూ ఘనంగా నామస్మరణ చేస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాదేపల్లి కి చెందిన చికూరి శిరీష – శివకుమార్ దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా అమ్మవారికి మంత్రోచ్చారణల మధ్య హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో తల్లిని ఆరాధించారు. ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా మంత్రాలాపన చేస్తూ పూజలు జరపగా, చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన అనేకమంది భక్తులు దీపారాధనలో పాల్గొన్నారు. దేవాలయం ప్రాంగణం రంగురంగుల దీపాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించబడింది. నవరాత్రులలో తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనం ఇవ్వడం విశేషమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతి రోజూ అమ్మవారు భిన్నమైన అవతారాల్లో దర్శనం ఇస్తారని



నిర్వాహకులు తెలిపారు. భక్తులు తమ కోరికలు తీర్చమని ప్రార్థనలు చేస్తూ, కొబ్బరికాయలు కొట్టి, కొత్త వస్త్రాలు సమర్పించారు. చిన్నారులు, మహిళలు, పెద్దలు అందరూ అమ్మవారి ఆరాధనలో మునిగిపోయి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. కార్యక్రమంలో దయానంద గౌడ్, శ్రీశైలం, లక్ష్మణ్, సాయిరాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లంకల గ్రామంలో ఎప్పుడో ఇళ్ల స్థలాలకు కిరయించిన భూమిపై వివాదం

రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**నర్వ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకల గ్రామంలో సర్వే నెంబర్ 670లో గత 40 ఏళ్ల క్రితం ఆ పట్టాదారులు అయినట్టుంది సుశీలమ్మ గ్రామస్తులకు ప్రైవేటుగా ఇళ్ల స్థలాల కోసం గజాల లెక్కన భూమిని విక్రయించడం జరిగింది అట్టి సర్వేనెంబర్ జాగాలలో దాదాపు 60 మంది వరకు ఇల్లు నిర్మించుకోవడం జరిగింది , ఆ టీండ్లపై ప్రభుత్వానికి గ్రామపంచాయతీకి ఇండ్ల టాక్స్ కూడా చెల్లిస్తున్నారు, అయితే ప్రస్తుతం ఆయన వారసులైనటువంటి అతను భూమిపై తమకు హక్కు ఉందని ఇండ్లు నిర్మిస్తున్నట్లు బాధితులను ఇబ్బందుల గురిచేస్తూ అట్టి భూములను మరల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారికి ఒత్తిళ్లు చేస్తున్నతో బాధితులంతా తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడం జరిగింది ప్రస్తుతం తాము ఇల్లు నిర్మించుకొని 40 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పుడు ఎందుకు ఈ సమస్య వచ్చిందని తాసిల్దారు మల్లారెడ్డి గ్రామస్తులంతా నిలదీయగా మీరు ఆ సర్వే నంబర్లు నిర్మించుకోవడానికి భూమి కొనుగోలు



చేసుకున్నారు అవి ప్రభుత్వ ఉండెను తర్వాత మళ్లీ రైతుపై మార్చుకోవడం జరిగింది అన్నారు నాలా పరిమిషన్ తీసుకొని మీరు సురక్షితంగా ఉండాలని తాసిల్దారు మల్ల రెడ్డి తెలిపారు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ కావాలని మా మీద ఉద్దేశపూర్వకంగా ఈ సమస్యను లేవనెత్తాడని గ్రామస్తులు చేస్తున్నారని ఆరోపిస్తూ తాసిల్దార్ కి ఇస్తున్న దరఖాస్తుల పేర్కొనడం జరిగింది

# దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన గోవింద్ దంపతులు

**పెబ్బేరు సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** పెబ్బేరు పట్టణంలోని శాఖాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరంలో సోమవారం కావలి గోవింద్ న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకుల నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ముందుగా గ్రామస్తుల ఆధ్వర్యంలో దుర్గామాతను ట్రాక్టర్ లోని ఊరేగింపు భజన పాటలతో గ్రామస్తులు ఆంజనేయస్వామి మందిరంలో అమ్మవారి పూజలో బాలచంద్రారెడ్డి, సందీప్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, గుర్రం సహదేవ్,మండ్ల ప్రవీణ్,గొల్ల లక్ష్మన్న,కుమ్మరి వెంకటయ్య,కుమ్మరి పెద్ద నరసింహ,నారాయణ



జక్కుల మన్యం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవారి పూజలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**నాగర్ కర్నూల్ : 22 సెప్టెంబర్ప్రజా జ్యోతి** నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 33/11మంతటి సబ్స్టేషన్ కు సంబంధించిన మంతటి, గగ్గలపల్లి,ఆవురాసిపల్లి, అనంతసాగర్,గడ్డంపల్లి గ్రామాలతోపాటు 33/11 కేవీ సబ్ స్టేషన్ పెద్దముద్దునూరుకు చెందిన పెద్దముద్దునుర్, గన్యగుల, చందుబట్ల గ్రామాలకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఏ ఈ మాన్య నాయక్ ప్రజలను కోరారు.

## ముఖ్యమంత్రి సాయనిధి చెక్కు అందజేత:

**(ప్రజా జ్యోతి) సెప్టెంబర్/ 22/2025** అనారోగ్యం తో బాధపడుతూనా ఆసుపత్రిలో చికిత్స పొందిన కృష్ణ మండల పరిధిలోని మురహరిదొడ్డి గ్రామానికి చెందిన 1. కుమారి



నారాయణ తండ్రి కుమ్మరి రాజు కీ 10,000/- పది వేలు రూపాయలు చెక్కు అందజేత2. దయాళ్ సుదర్శన్ తండ్రి దయాళ్ ఈరప్ప కి 20,000/-ఇరవైవేలు రూ గల చెక్కులను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు , మంత్రి డా,వాకిటి శ్రీహరి మరియు మండల అధ్యక్షులు రాజప్ప గౌడ ఆదేశాల మేరకు బాధితులకు చెక్కులను అందజేయడం జరిగినది. కార్యక్రమంలో కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , యువజన కాంగ్రెస్ మండల నాయకులు పల్లె సురేష్ , మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ , గుర్జల్ సంతోష్ పాటిల్ , మాజీ ఎంపీటీసీ నాగప్ప డీ.రాకేష్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ (ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 22: అలంపూర్ నియోజకవర్గ గ్రామాలకు చెందిన సోమవారం రోజున మానవపాడు మండలం పల్లెపాడు గ్రామానికి చెందిన రంగస్వామి కి 11,500/- అలంపూర్ మండలం సుల్తానాపురం గ్రామానికి చెందిన విజయ లక్ష్మమ్మ కి 5000/- రూపాయలను సీఎం సహాయనిధి ద్వారా వచ్చిన టువంటి చెక్కులను కుటుంబ సభ్యులకు అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళకు బతుకమ్మ చీరలు అందజేయాలి..

**దేవరకద్ర సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళలకు దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు అందజేయాలని మహిళలు కోరుతున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం మహిళా సంఘం సభ్యులకు మాత్రమే బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పడము విడ్డూరంగా ఉన్నదని మహిళలు విమర్శిస్తున్నారు. గతంలో బతుకమ్మ చీరలు ప్రతి రేషన్ కార్డు మహిళకు చౌక ధర దుకాణాల వద్ద పంపిణీ చేయడం జరిగిందని మహిళలు అంటున్నారు. ఈసారి ఈ ప్రజాపాలన ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొని వచ్చి కేవలం మహిళా సంఘాల సభ్యుల కే బతుకమ్మ చీరలు పంపించడం జరుగుతుందని చెప్పడం ఇది ఎంతవరకు సమంజసం అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాన్య ప్రజలు ఓట్లు వేసి లేరా కేవలం మహిళా సంఘ సభ్యులు మాత్రమే ఓటు వేయడం జరిగిందా అని మహిళలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా చీరల పంపిణీ చేస్తే గ్రామాలలో దళిత బంధులాగా మహిళలు గొడవలకు దిగవలసి వస్తుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజాపాలన కార్డు ఉన్న మహిళలకు బతుకమ్మ చీరలు అందే విధంగా చూడాలని కోరుతున్నారు.

# ఒకనాడు రాజకీయాలలో ప్రతిపక్ష పార్టీ మరియు నాయకుల పోరాటంతోనే అభివృద్ధి.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ పట్టణంలో మహబూబ్ ఫంక్షన్ హాలు ఆవరణలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్యం శ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానించిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చందన గౌడ్ మాట్లాడుతూ. 2023 సంవత్సరము డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ప్రచారంలో మా పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లను పెంచుతామని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు నడుస్తున్న ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు నెరవేర్చలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అలవి కాని హామీలు ఆరు గ్యారెంటీ చెప్పి 60 అబద్ధాలతో బడుగు బలహీన వర్గాలను మోసం చేసి.ప్రజల ఓట్లు వేసుకొని గద్దెనిఎక్కిన ముఖ్యమంత్రి యనుమల రేవంత రెడ్డి. గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు లేక కుటుంబ పోషణ జీవనాధారం గడవక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము స్పందించి కార్మికులకు జీతాలు ఇచ్చి దసరా పండుగను గ్రామాలలో కార్మికులు.అంగరంగ వైభవంగా చేసుకునే విధంగా కార్మికులకు జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నాగర్ కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా యువ నాయకులు చందన్ గౌడ్. ఒక నాడు రాజకీయాలల్లో ప్రతిపక్ష పార్టీల మరిరు నాయకుల ఫోరాటంతోనే నియోజకవర్గాల్లో అధికారపక్షం నిర్లక్ష్యాన్ని వదిలి ప్రజలపక్షాన పనిచేసేవాల్లు అభివృద్ధి పరిగెత్తేది కాని ఇప్పటి రాజకీయాలల్లో ప్రతిపక్ష పార్టీలు నాయకులు మౌనంగ ఉండడంతో



అధికారపక్షం అవినీతికి పాల్పడుతుంది తదనంతరం అభివృద్ధి ఆగిపోతుంది. ముఖ్యంగ మన కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రస్నించే ప్రతిపక్ష పార్టీలు మరియు ప్రస్నించే నాయకులు స్వార్థంతో మౌనంగ ఉండడంతో. అధికారపక్షం సమయాన్ని వృధాచేస్తుంద. దీని ఫలితంతో నియోజవర్గంలో అభివృద్ధి కుంటుబడిపోయింది. అందుకే నియోజకవర్గ ప్రజలు ఛుద్దిచెప్పడానికి సిద్దంగ ఉన్నారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను ఆర్.డి.ఓ.రామచందర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్22:**జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి,రవాణా సౌకర్యాల



మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను ఆర్.డి.ఓ.రామచందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించిన గునుగంటి మధుసూదన్.

**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22:** వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీఅంబారామలింగేశ్వర స్వామి దేవాలయం లో జేపల్లి వాస్తవ్యులు గునుగంటి మధుసూదన్ రావు దేవి శరన్నవరాత్రులకు, మరియు ప్రతి శుక్రవారం మరియు విశేష పండుగలకు అమ్మవారి అలంకరణ నిమిత్తం 30పట్టు వస్త్రములు సమర్పించినారు. వీరు గత కొన్ని సంవత్సర ములుగా అమ్మవారి సేవలో పాల్గొంటూ, దేవాలయ అభివృద్ధికి తోడుపాటు అందిస్తూ పూజా కార్యక్రమంలో తన వంతు సహాయాన్ని అందజేస్తూ అమ్మవారి కృపకు పాత్రులైనారు. అలాగే అమ్మవారికి కట్టించిన పట్టు వస్త్రములను, పేదలకు వస్త్రం కొంతనగదు అందజేసినారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, కోటి, ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ : 2,21,000 ఆదాయం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారిణీ గాయత్రి ఆధ్వర్యంలో సోమవారం బహిరంగ వేలం పాటలు నిర్వహించగా 16 వాహనాల ద్వారా వేలం పాటల్లో రూ : 2,21,000 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాట ద్వారా సమకూరిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, సిబ్బంది జంగయ్య, నార్యా, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

-అలరించిన వాసవి మాత విగ్రహ శోభాయాత్ర



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 22ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర కోలాటాలు, చెక్కభజనలు, సాంప్రదాయ నృత్యాలతో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయం నుండి సాయి బాలాజీ సిండికేట్,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్ శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన రహదారి గుండా కొనసాగిన యాత్ర వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు చేరుకుంది. ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వాజారోహణం, గోపూజ, గణపతి పూజ తో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు ఉత్తమ కమిటీ సభ్యులు వివిధ ఆర్యవైశ్య సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.